నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES



పాలకుర్తిలో నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- పార్టీకి రాజీనామా చేసిన టీ-పీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి
- ఆయనకు మద్దతుగా పాలకుర్తి నియోజకవర్గ ముఖ్యనేతల మూకుమ్మడి రాజీనామా
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి నాయకుల లేఖ
- నేడు బీఆర్ఎస్‌లో నేతల చేరిక

2



# పాలకుర్తిలో హస్తవ్యస్తం..

### కాంగ్రెస్‌లో సభ్యత్వమే లేని యశస్వినిరెడ్డికి టికెట్ ఇవ్వడంపై రగిలిపోతున్న క్యాడర్

హస్తం పార్టీలో అసమ్మతి తారాస్థాయికి చేరింది. ఇన్నాళ్లు కాంగ్రెస్‌ను నమ్ముకున్న వారికి అధిష్ఠానం మొండి చేయి చూపడంతో అసంతృప్తితో రగిలిపోతూ మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఆశించిన నేతలను కాదని పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడా లేని ఎన్నారై మామిడాల ఝాన్సీరెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డికి టికెట్ కేటాయించడంపై నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భగ్గుమంటున్నారు. దీనికి నిరసనగా పాలకుర్తి కాంగ్రెస్ టికెట్ ఆశించిన టీ-పీసీసీ ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా చేసిన లేఖను సోమవారం టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పంపించారు. ఆయనకు మద్దతుగా కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గండిపెల్లి యాకయ్య, పాలకుర్తి మండల మైనార్టీ సెల్ నాయకుడు, కో-ఆపరేటివ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గననాని రాజేందర్‌గౌడ్‌తోపాటు మరికొందరు రాజీనామా చేశారు. వీరంతా నేడు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

- జనగామ, నవంబర్ 6(నమస్తేతెలంగాణ)


కాంగ్రెస్ అధిష్ఠానం వైఖరిని నిరసిస్తూ ఇటీవల దేవరుప్పలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మకండి.. సంక్షేమానికి మారుపేరు సీఎం కేసీఆర్ పాలన
- ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గెలుస్తా
- సీఎం కేసీఆర్ దీవెనలతో ఘన విజయం సాధిస్తా
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తిలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ దాఖలు

8

'నేను ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాగు, తాగునీటి సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపేవారు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ భారీ ప్రాజెక్టులు నిర్మించడంతో సమస్య పరిష్కారమైంది..' అని బీఆర్ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం ఆయన పాలకుర్తిలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగాయన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. పాలకుర్తిని టూరిజం ప్రాంతంగా మార్చామని, ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాయమాటలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలని కోరారు.

-దేవరుప్పుల/పాలకుర్తి రూరల్, నవంబర్ 6

# ఆశీర్వదించండి.. సేవ చేస్తా

### అవినీతికి తావులేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా


ఒబులాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

- అబద్ధాల కాంగ్రెస్, బీజేపీకి ఓట్లతోనే బుద్ధి చెప్పాలి
- సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలా వ్యవసాయం
- దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఆత్మీయ సమావేశాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

8

# బీఆర్ఎస్ పాలనలోనే ప్రగతి

- ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- గిరిజన తండాలను జీపీలుగా మార్చిన మహానేత
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల జాడేది
- సిద్దిపేట సరసన జనగామను నిలబెడుతా
- బీఆర్ఎస్ జనగామ అసెంబ్లీ అభ్యర్థి పల్లా
- సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలో ఎన్నికల ప్రచారం

6


సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం హనుమతండాలో గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి